ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 25.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్న దశలో నాణ్యతపై దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంకుర పరిశ్రమలను కోరారు.
2. మన దేశం కుటుంబ వ్యవస్థ, పండుగను స్వచ్ఛంద సేవ తదితర రంగాల్లో ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగంలో తెలిపారు.
3. సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సి ఉందని, అందుకోసం సంస్థలో నిబంధనలను మారుస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు.
4. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ, రాష్ట్రపతి పురస్కారాలను ప్రకటించింది.

మన్ కీ బాత్

**స్టార్ట్-అప్ ఇండియా, క్వాలిటీ**

భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థగా మారిందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కృత్రిమ మేధ , అంతరిక్షం, న్యూక్లియర్ శక్తి , సెమీ కండక్టర్లు , మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్ , బయోటెక్నాలజీ... ఇలా విభిన్న రంగాల్లో ఈ స్టార్ట్ అప్ లు దేశ ఖ్యాతిని ఇనుమడింప జేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 130వ సంచిక ఈ ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని , ప్రపంచమంతా మనవైపు చూస్తున్న నేపథ్యంలో నాణ్యతపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని , నాణ్యతపై ఎవరూ రాజీ పడొద్దని ప్రధాని కోరారు.

బైట్ - ఎంకెబి స్టార్ట్-అప్ ఇండియా, క్వాలిటీ

**భారతీయ పండుగలు**

ప్రపంచవ్యాప్తంగా మన పండుగలు, తమదైన ముద్ర వేస్తున్నాయని ఆయా దేశాల్లో భారతీయ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని ప్రధానమంత్రి అన్నారు. ఈ విషయంలో మలేషియా ముందు ఉందని, అక్కడ

500కు పైగా తమిళ పాఠశాలలు ఉన్నాయని గుర్తు చేశారు. తమిళ, తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషలను బోధిస్తున్నారని ఆయన చెప్పారు.

బైట్ – మన పండుగలు

**కుటుంబ వ్యవస్థ**

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, విదేశీయులు దీనిని ఎంతో గౌరవిస్తున్నారని ప్రధాన మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ స్ఫూర్తితో యూఏఈ.. ఈ ఏడాదిని కుటుంబ సంవత్సరంగా నిర్వహిస్తున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బీన్ జాయేద్ వెల్లడించారని ప్రధానమంత్రి చెప్పారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో భారత్ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని బీన్ జాయేద్ తనతో అన్నట్లు ప్రధానమంత్రి చెప్పారు.

బైట్ – కుటుంబ వ్యవస్థ

**స్వచ్ఛంద సంస్థలు**

దేశంలో అనేక సంస్థలు దశాబ్దాల తరబడి సామాజిక సేవలో నిమగ్నమై ఉన్నాయని, పశ్చిమ బెంగాల్ లో పరీద్ పూర్ లోని వివేకానంద లోక్ శిక్షానికేతన్ వాటిలో ఒకటని ప్రధానమంత్రి తెలిపారు. ఆ సంస్థ 4 దశాబ్దాలుగా పిల్లలు, వృద్ధుల సంరక్షణకు పాటుపడటంతో పాటు గురుకుల వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తుందని చెప్పారు.

బైట్ – లోక్ శిక్షానికేతన్

**పరిశుభ్రత**

పరిశుభ్రత-స్వచ్ఛతపై మన్ కీ బాత్ కార్యక్రమంలో మనం నిరంతరం చేస్తున్న చర్చకు మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను తొలగిస్తున్నారని చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్ లోని ఈటా నగర్ లో యువత కృషిని ఆయన అభినందిస్తూ, అక్కడ యువకులు 11 లక్షల కిలో గ్రాముల చెత్తను తొలగించారని చెప్పారు. అస్సాం రాష్ట్రంతో పాటు చెన్నై, బెంగళూరు తదితర నగరాల్లో కూడా ప్రజలు స్వచ్ఛందంగా వ్యర్థాలను తొలగిస్తున్నారని ప్రధాని చెప్పారు.

బైట్- ఈటా నగర్

**గుజరాత్ ఆహారం**

దేశంలో అనేక చోట్ల ఎన్నో అపురూప సంఘటనలు గోచరిస్తాయని ప్రధానమంత్రి అంటూ.. గుజరాత్ లోని బెచ్రాజీ ప్రాంతంలోని చందంకి గ్రామంలోని సామూహిక భోజనం అంశాన్ని గుర్తు చేశారు. ఆ గ్రామంలో ప్రజలు ముఖ్యంగా వృద్ధులు తమ ఇళ్ల వద్ద ఆహారం తయారు చేయరని, గ్రామంలోని సామాజిక వంటశాల భోజనం ఏర్పాటు చేస్తోందని తెలిపారు.

బైట్- సామూహిక భోజనం

కిషన్ రెడ్డి

సింగరేణి సంస్థను రక్షించుకోవాల్సి ఉందని అందు కోసం సంస్థలో నిబంధనలు మారుస్తామని కేంద్ర, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కోల్ ఇండియా, సింగరేణి లాభాలను ప్రభుత్వం ఆయా సంస్థల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తోందని ఆయన చెప్పారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఈ రోజు బొగ్గుగని కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ద్వారా 25 లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా , పరోక్షంగా ల బ్ధి పొందుతున్నాయని చెప్పారు.

బైట్: కిషన్ రెడ్డి

DESK, PTC-B. KGM

PADMA AWARDS:

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. దేశంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన 54 మందికి పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. తెలంగాణకు చెందిన పశుసంవర్ధక, పాడి పరిశ్రమ విభాగానికి సంబంధించి మామిడి రామారెడ్డి, సీసీఎంబీ శాస్త్రవేత్త కుమారస్వామి తంగరాజులు పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు.

NSD

రాష్ట్రపతి పతకాలు

గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం రాష్ట్రపతి పతకాలు ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నలుగురు పోలీసు సిబ్బంది ఈ పతకాలకు ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి అదనపు ఎస్పీ జీఎస్ ప్రకాష్ రావు, ఎస్సై దామోదర్ రెడ్డి రాష్ట్రపతి పథకాలకు ఎంపిక కాగా, హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డి గ్యాలంటరీ అవార్డుకు ఎంపికయ్యారు.

DESK

నాంపల్లి అగ్ని ప్రమాదం

హైదరాబాద్ లోని  నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల వంతున పరిహారం అందజేస్తున్నట్లు  మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఫర్నిచర్ షాపులో జరిగిన ఈ ప్రమాదానికి షాపు యజమానికి నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలడంతో.. ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

HYD –PTC